# సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి



దామచర్ల, మేజర్‌న్యూస్ : సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొత్తం 17 దరఖాస్తులు వచ్చినయని అందులో దామచర్ల నుంచి 4 మిర్యాలగూడ ఎమ్మార్వో మున్సిపల్ ఆఫీస్ రెండు దరఖాస్తులు పెదవురా త్రిపురారం అనుముల మాడుగులపల్లి వేములపల్లి నుంచి ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. 17 దరఖాస్తులను సమస్యలు పరిష్కరించి వారికి న్యాయం చేస్తానని సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.


సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 01, అక్టోబర్ 2024 పేజీలు - 8


గ్రీవెన్స్ డేలో

# ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

- ప్రజా సమస్యల పై క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి



వివరాలు 3లో

సాధ్యమైనంత త్వరగా

# పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

- జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్

- ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి

- మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయాలి





నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు.

మిగతా 3లో

# పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు




నల్గొండ జిల్లా బ్యూరో

భారత ప్రభుత్వం యువజన వ్యవహారలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర నల్గొండలో గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న వై రమేష్ అకౌంట్స్ అండ్ ప్రోగ్రాం సూపర్వైజర్‌గా పనిచేసి పదవి విరమణ చేసిన సందర్భంలో స్థానిక నెహ్రూ యువ కేంద్ర, యువజన సంఘాల వారి ఆధ్వర్యంలో వారికి పదవి వివరణ సన్మాన కార్యక్రమం స్థానిక సొసైటీ మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత స్టేట్ డైరెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ ఆర్.వెంకటేశం పాల్గొని రమేష్ గారు ఆయనతో దాదాపు 20 సంవత్సరాలు పైన కలిసి పని చేశారని రమేష్ వంటి అంకిత భావం గల వ్యక్తిని తన చూడలేదని వారి సేవలను కొనియాడారు ముఖ్యఅతిథిగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రమేష్ సహచర్యం చాలా చిరస్మరణీయమైనదని రమేష్ లాంటి నిబద్ధత కలిగినటువంటి అధికారులు పదవి విరమణ పొందటం నిజంగా వారి సేవలను కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న శారద మాట్లాడుతూ రమేష్ గారు ఆవిడ 1986లో జాతీయ సేవా కార్యకర్తలుగా నెహ్రూ కేంద్రంలో చేరి అప్పుడు యువజన సంఘాలను మోటివేట్ చేయటంలో స్థాపించడంలో ప్రముఖ పాత్ర

మిగతా 3లో

ఆలేరు నియోజకవర్గంలో

# జలయజ్ఞం చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

## సైదాపూర్ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మల్లాపురం, సైదాపూర్ గ్రామాల చెరువులకు నీరు అందిచే దిశగా జలయజ్ఞంలో భాగంగా చెరువులు, కాల్వలను పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సైదాపూర్ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత మల్లన్న సాగర్ నుండి గండి చెరువు, సైదాపూర్ చెరువుకు నీరు విడిచిపెట్టాలని అధికారులతో మాట్లాడారు. కాల్వను సందర్శించారు గండి చెరువుకు వెళ్లే కాలువ నుండి సైదాపూర్ గ్రామానికి వెళ్ళేందుకు మరొక కాల్వను సొంత నిధులతో ఏర్పాటు చేసి సైదాపూర్ చెరువు నింపాలని అధికారులకు సూచించారు. అనంతరం మల్లాపూర్ గ్రామానికి వచ్చే కాల్వ వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

# స్వచ్ఛ కోదాడగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి




కోదాడ, మేజర్‌న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా జీవిస్తామని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. సోమవారం స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ కార్యాలయం నుండి రాజీవ్ చౌరస్తా వరకు మున్సిపల్ సిబ్బంది, కళాశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి, నీరు భవిష్యత్ తరాలకు అందించాలంటే ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను వివరించారు. పట్టణ ప్రజలు చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా చెత్త సేకరణకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి తడి, పొడి చెత్తను వేరు, వేరుగా చేసి అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా కోదాడను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కమిషనర్ రమాదేవి, యాదగిరి, వీరయ్య, మున్సిపల్ సిబ్బంది కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ రుణమాఫీ అవుతుంది



మోత్కూర్, మేజర్‌న్యూస్ : రుణమాఫీ కానీ రైతులకు త్వరలోనే మాఫీ అవుతుందని సింగిల్ విండో చైర్మన్ పేలాపూడి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక రైతు సేవా సహకార సంఘం 56వ సర్వసభ్య సమావేశంను సంఘం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎల్.టి. అప్పులు తీసుకొని వాయిదా మీరిన అప్పుదారులకు ఓటీఎస్ ద్వారా తగ్గించి వారికి పంట రుణాలుగా మార్చుటకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకును కోరినట్లు తెలిపారు. నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు సబ్సిడీ ద్వారా తెచ్చి రైతులకు అందు బాటులో ఉంచనున్నట్లు చెప్పారు. దత్తప్పగూడెం గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకును అనాజిపురం గ్రామంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాలడుగు గ్రామంలో వృధాగా ఉన్న సంఘం భవనంను డిసిఒ అనుమతితో అమ్మకం చేసి అట్టి డబ్బులను సంఘం ఆవరణలో సీసీ చేయుటకు సభ్యుల అంగీకారంతో తీర్మానించినట్లు, అప్పులను వసూలు చేయనున్నట్లు తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం డైరెక్టర్లు డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, పురుగుల మల్లయ్య, కారుపోతుల ముత్తయ్య, సామ పద్మారెడ్డి, తాళ్లపల్లి స్వామి, బండ పద్మ, బుషిపాక సుజాత, దేవసరి రాములు, జిట్ట లక్ష్మయ్య, నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పైళ్ళ యాదిరెడ్డి, రాచకొండ బాలరాజు, కారు పోతుల వెంకన్న, బయ్యని పిచ్చయ్య, ఎన్డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ అమరేందర్ రెడ్డి, సంఘం కార్యదర్శి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాలి

## సట్టు తిరుమలేష్



రాజాపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు వరి రైతులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ కేవలం సన్నరకం వడ్లకే 500 బోనస్ ఇస్తామని ప్రకటించడం సరికాదని, దొడ్డు రకం వడ్లకు బోనస్ ఇవ్వకుంటే రైతులు తీవ్ర నష్టానికి గురవుతారని హెచ్చరించారు. రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిలదీస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు, రైతుల పక్షాన పోరాడుతామని తెలిపారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, వానాకాలం సీజన్ ముగిసిన పంట పెట్టుబడి సాయం కింద రైతులకు రైతుబంధు ఇవ్వలేదని, నిరుద్యోగులను మోసం చేసిందని గత ప్రభుత్వ పథకాలను యధావిధిగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలయ్యేంతవరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతామని తెలిపారు.

# హక్కులను కాపాడే బాధ్యత అధికారులదే

మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఎస్సీ, ఎస్టీల హక్కులను కాపాడే బాధ్యత ప్రభుత్వ అధికారుల దేనని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో తహశీల్దార్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహిం



చారు. ఎస్సీ, ఎస్టీల హక్కులకు భంగం కలిగినట్లయితే తక్షణమే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ కుల వివక్ష పేరుతో దళితులను ఇబ్బందులకు గురి చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎర్రవెల్లి మల్లమ్మ యాదయ్య, ఆర్ఐ సుమన్, హాస్టల్ వార్డెన్ రాజాలు, లైన్ మెన్ భాస్కర్, ఎర్రబెల్లి యాదయ్య, భాస్కర్, నరేష్, నవీన్, పరశురాములు, మధు, నరేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# దసరా ఆఫర్ల పై పోలీస్ వారి హెచ్చరిక



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లిలో దసరా సందర్భంగా వివిధ రకాల ఆఫర్లతో ప్రజలని ఆకర్షిస్తున్న పలు దుకాణాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసు వారు హెచ్చరించడం జరిగింది. కొండమల్లేపల్లి పట్టణం కొన్ని గ్రామాలలో దసరా పండగ సందర్భంగా కొంతమంది వ్యక్తులు లాటరీ పేరుతో ప్రజలను మోసం చేస్తూ అక్రమ పద్ధతిలో డబ్బులు సంపాదించాలి అనే ఉద్దేశంతో 100, 200,99, 51 రూపాయలు కొట్టు మేకను పట్టు మరియు గిఫ్టును పట్టు అని మభ్యపెట్టి అక్రమ దందా చేస్తున్నారని, ఇట్టి లాటరీ సిస్టం తెలంగాణ గవర్నమెంట్ చేత నిషేధించబడిందని ఎస్సై రామ్మూర్తి తెలిపారు. ఈ లాటరీ స్కీములను ఎవరైనా నిర్వహించినట్లయితే వారి పైన చట్ట ప్రకారం చర్య తీసుకోబడునని దీన్ని ఎవరూ కూడా ప్రోత్సాహించవద్దని ఎస్సై రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా స్వచ్ఛ హి విజయవంతం చేయండి

## ప్రిన్సిపాల్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నాగార్జున ప్రభుత్వ కళాశాల అటానమస్ నల్గొండ ప్రిన్సిపాల్ డా.సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన యన్‌యస్ యూనిట్స్, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛా హి సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాత్మ గాంధీ యూనివర్సిటీ యన్ యస్ యస్ కో ఆర్డినేటర్ పి.మద్దిలేటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున ప్రభుత్వ కళాశాల నుంచి నల్గొండ పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్లాస్టిక్‌ను సేకరిస్తూ రైతు బజారు వరకు సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉపయోగించడం వలన భయకరమైన క్యాన్సర్ రోగాలు రావడంతో పాటు ప్లాస్టిక్ భూమిలో కలవడానికి వందల సంవత్సరాలు పడుతున్నదని, ప్లాస్టిక్ నుంచి వచ్చే విష రసాయనాలు అనేక అనర్థాలకు దారితీస్తుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, యూనివర్సిటీ యన్ యస్‌యస్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ హరి, యన్‌యస్ యస్ యూనిట్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ యమ్ వెంకటరెడ్డి,యన్ కోటయ్య, కె.శివరాణి, ఏ.మల్లేశం, అనిల్ కుమార్, ఎం.సావిత్రి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డా. వెల్దండి శ్రీధర్, బోధన, బోధనేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఎం గ్రామ శాఖ మహాసభ



పాలకీడు, మేజర్‌న్యూస్ : పాలకవీడు మండలంలోని బొత్తలపాలెంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ వడ్డే సైదయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సభకు సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాజీ జెడ్పీటీసి ముషం నరసింహ హాజరయ్యారు. ప్రజా పోరాటాల వారధి సిపిఎం ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాదంపై పోరాడాలి. రాబోయే కాలం ఎర్ర జెండా ది. ప్రజా పోరాటాల వారిది సిపిఎం పార్టీ అని బొత్తలపాలెం సిపిఎం గ్రామ శాఖ మహాసభలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ పేర్కొన్నారు. ఈ దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మతం పేరిట కులం పేరిట లౌకిక తత్వానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నంలో ఉన్నాయని ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా రాజ్యాంగం రక్షించుకోవడం కోసం పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కింద 15 వేల రూపాయలు రైతులకు పెట్టుబడి సాయం కింద వెంటనే అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డు లేక నూతనంగా వివాహం అయిన దంపతులు పేదలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే నూతన తెల్ల రేషన్ కార్డులు జారీ ప్రక్రియను చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వంలో ధరణితో పేద రైతులు మధ్యత రైతులు ఇబ్బందులు పడ్డారని ధరణి సమస్యలతో బాధపడుతున్నారని ప్రభుత్వం ధరణి స్థానంలో నూతన విధానం ప్రవేశపెట్టాలని చూస్తుందని అధ్యయనం చేస్తున్నామని పదేపదే చెబుతున్నారని ఇప్పటికీ అధికారంలోకి వచ్చి పది నెలలు అయినా వారి సమస్యల పరిష్కారం కాలేదని వెంటనే ధరణి పోర్టల్ పై ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకొని వెంటనే ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్ ప్రారంభం అయిన తర్వాత తాసిల్దార్ కార్యాలయంలో మనువల్ రికార్డులు లేవని అదేవిధంగా ధరణిని నిలుపుదల చేయడం వల్ల ధరల్లో కూడా ఈ మధ్యకాలంలో కావలసిన పహానిలు అందుబాటులో లేవని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతులకు ఇబ్బంది పడకుండా ధరణి పోర్టల్ పై ప్రత్యేక ఆలోచించి రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బొత్తలపాలెం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా ఆర్లపూడి వీరభద్రంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ శాఖ మహాసభలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వడ్డే సైదయ్య, ఆర్లపూడి వీరభద్రం, కందగట్ల భానుమతి, వడ్డే సావిత్రమ్మ, ఎస్‌కె.మస్తాన్, ఆవిరబోయిన వీరస్వామి, సందా వెంకటేశ్వర్లు, ఆవిడబోయిన శివ, అనిల్, లింగయ్య పాల్గొన్నారు.

# బధిరుల ఆశ్రమ పాఠశాలలో చిన్నారి జన్మదిన వేడుకలు

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామపంచా యతీ బుడ్డోని తండాకు చెందిన మూడావత్ నరసింహ-మంజుల పెద్ద కుమారుడు మూడావత్ సిద్ధూ నాయక్ (11) పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల బధిరుల ఆశ్రమ పాఠశాలలో చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి వారికీ భోజనం ఏర్పాటు చేసారు.అనంతరం బాబు తల్లిదం డ్రులు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు అందరం కలిసి చిన్నారులతో పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.



# చింతపల్లి మండల కేంద్రంలో ఏసీబీ దాడులు

## లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ పశు వైద్యాధికారి

## లంచం అడిగితే 1064కు ఫోన్ చేయండి

## డి.ఎస్.పి.జగదీష్ చంద్ర



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో పశువైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న జి.జే.పాల్ 6000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. బర్ల బ్యాంకు లోన్ పదిలక్షల కోసం, హెల్త్ సర్టిఫికెట్ కోసం నసర్లపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద నుంచి 8 వేల రూపాయల లంచం డిమాండ్ చేయగా, 6000 రూపాయలకు ఒప్పందం కుదుర్చుకొని ఆ లంచం డబ్బులు పశు వైద్యాధికారి జిజే పాల్ తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు నేడు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ రైడ్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎసిబి డిఎస్పీ జగదీశ్ చంద్ర, ఇన్స్‌పెక్టర్లు వెంకట్రావు, రామారావు పాల్గొన్నారు.

# లక్కీ డ్రాల పేరుతో ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

## ఎస్ఐ రంగారెడ్డి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : లక్కీ డ్రాల పేరుతో ప్రజలను బురిడీ కొట్టిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రంగారెడ్డి హెచ్చరించారు. దసరా పండుగకు 100 కొట్టు మేకను పట్టు, వంటి స్కీములతో మండలంలో లెంకలపల్లి, మర్రిగూడ గ్రామాలకు చెందిన నిర్వాహకులు బ్రోచర్ను సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో స్పందించిన ఎస్ఐ రంగారెడ్డి నిర్వాహకులను పోలీస్ స్టేషన్ పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. నిర్వాహకులకు ఎస్ఐ రంగారెడ్డి నోటీసులు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసం చేసే స్కీములు ఏర్పాటు చేస్తే చట్టపరమైన కఠిన శిక్షలు తప్పవని వారిని హెచ్చరించారు.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవిలు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్‌లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ యస్.పి రాములునాయక్, యస్.బి డియస్పి రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డియస్పి గిరిబాబు, డిసిఆర్బి డీఎస్పీ సైదా, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మి నారాయణ, సి.ఐలు, యస్.ఐలు పాల్గొన్నారు.

# పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## ఆర్ఐ ప్రసాద్



నూతనకల్, మేజర్‌న్యూస్ : రాజ్యాంగం ద్వారా కల్పించబడిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆర్ ఐ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తాళ్ళసింగారం గ్రామంలోనీ ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూసుకోవడంతోపాటు, వారి హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, ఆయా శాఖల సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు

(మొదటిపేజీ తరువాయి)

వహించినట్టు వారితో కలిసి పనిచేయటం నిజంగా అదృష్టం అని రమేష్ గారి లాంటి నిబద్ధత కలిగిన అధికారులు వారి స్ఫూర్తిని నేటి యువత పునికిపుచ్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వచ్చినటువంటి ఆహుతులు యువజన సంఘ సభ్యులు అందరూ శ్రీ రమేష్ గారి సేవలను కొనియాడారు ఈ సందర్భంగా శ్రీ రమేష్ గారు మాట్లాడుతూ ఆయన నెహ్రూ యువ కేంద్రంలో 1986లో జాతీయ యువజన కార్యకర్తగా చేరి తర్వాత అకౌంట్స్ క్లర్క్ గా పదోన్నతి పొంది మళ్లీ అకౌంట్స్ ప్రోగ్రాం సూపర్వైజర్ గా పదిన్నది పొంది దాదాపు 8 జిల్లాలలో పనిచేశానని 8 జిల్లాల్లోని యువత కూడా చాలా సహకారంతో చక్కగా వారికి సహకారం అందించాలని తెలిపారు ఆయన మాట్లాడుతూ ఆయన 35 సంవత్సరాల ఈ కాలంలో ఎన్నో ఒడిదుడు కడల ఎదుర్కొన్నానని శాఖ పరమైన ఇతర ఇబ్బందులను కూడా ఎదుర్కొన్నానని అయితే వాటిని పై లు మరియు యువత యొక్క సహకార సహాయాలతో అధిగమించి ఈ రోజున రిటైర్ అవుతున్నట్టు ఆయన తెలిపారు ఈ సందర్భంగా వచ్చినటువంటి అధికారులు అనధికారులు యువజన సంఘ సభ్యులు అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీఏ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని శ్రీ రమేష్ దంపతులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎవరు కేంద్రం జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్ రాష్ట్ర కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలి

## - జిల్లా వైద్యాధికారి పుట్ట శ్రీనివాస్

## - పరిసరాలను పరిశుభ్రం ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలి అని జిల్లా వైద్యాధికారి పుట్ట శ్రీనివాస్ మండల వైద్యాధికారులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని మెడికల్ ల్యాబ్‌లో డెంగీ పరీక్షలు చేసే కిట్లు పరికరాలను మరియు ఇప్పటికీ వరకు నమోదు అయన రోగుల వివరాలను పరిశీలించారు. సాధారణ ప్రసవాల పుట్టిన బిడ్డలకు వెంటిలేటర్ సదుపాయాన్ని తనిఖీ చేశారు. డెంగి లక్షణాలు ఉన్నట్లు అనిపిస్తే వెంటనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ టెస్ట్ చేయించుకోవాలని ప్రజలను కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు సూచించారు. అధికారులను అందరూ సమయ పాలన పాటించాలని కోరారు. ఆసుపత్రికి అవసరమైన మందులు ఉన్నాయా లేదా ఏమైనా కొరత ఉన్నాయా అని సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెనుక భాగంలో ఉన్న హోమియోపత్తి ఆసుపత్రిని పరిశీలించి హోమియోపతి మందుల వివరాలను డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల వైద్యాధికారి డాక్టర్ ఎ.కె.మాధురి, ఆయుర్వేదిక్ డాక్టర్ స్ఫూర్తి, ఫార్మసిస్ట్ గిరి, ఆసుపత్రి సిబ్బంది ఎండీ అశ్వాక్, యాదయ్యలు ఉన్నారు.

# డీఎస్సీలో మూడవ ర్యాంకు సాధించిన గంగోరిగూడెం వాసి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గంగోరిగూడెం గ్రామానికి చెందిన పానుగం టి రాఘవేంద్ర గౌడ్ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన డియస్సి ఫలితాల లో స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్) విభాగంలో 3వ ర్యాంకు సాధించాడు. ఒక సాధారణ వ్యవసాయ రైతు కుటుంబానికి చెందిన పానుగంటి రాఘవేంద్ర గౌడ్ ఆ గ్రామం నుండి మొదటి ప్రభుత్వ ఊపాధ్యయుడిగా ఎంపికయ్యాడు. ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటూనే ప్రైవేటు టీచర్‌గా నార్కట్ పల్లిలో పనిచేస్తున్నాడు. ఆ గ్రామం నుండి తొలి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉత్తీర్ణత సాధించడం పట్ల కుటుంబ సభ్యులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియ చేశారు.

సూర్య



# ముందస్తు బతుకమ్మ సంబరాలు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్, సాయి చైతన్య ఉన్నత పాఠశాలలో సోమవారం ముందస్తు సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు, టీచర్లు సాంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాయి చైతన్య పాఠశాల డైరెక్టర్ బి రవీందర్ రెడ్డి, లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపాల్ ఓ.సత్యనాథ్ మాట్లాడుతూ రేపటి భవిష్యత్ తరానికి మన రాష్ట్ర బతుకమ్మ ప్రాముఖ్యత తెలియజేయాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మన పండుగలు మత సామరస్యానికి ప్రతీక అని, బతుకమ్మను మన చుట్టుపక్కల దొరికే పూలతో అలంకరిస్తామని తెలిపారు. సంస్కృతి, సాంప్రదాయాల విశిష్టతను పిల్లలకి తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్



స్కూల్లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు బతకమను పేర్చి ఆటపాటలతో సంబరాలు వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ విశిష్టతను పాఠశాల కరస్పాండెంట్స్ కౌశల్య దశరథ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి, రాధా, రాజేశ్వరి, శైలజ, లావణ్య, కల్పన, శిరీష, జికియ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలి

## యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం ఆర్టీసీ డ్రైవర్ బోనబోయిన లక్ష్మయ్య పదవీ విమరణ కార్యక్రమంలో స్థానిక డిపోలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనబోయిన లక్ష్మయ్య దంపతులను యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం యాదగిరిగుట్ట డిపో మేనేజర్ మాట్లాడుతూ 29ఏళ్లు బోనబోయిన లక్ష్మయ్య ఎన్నో సేవలందించారని కొనియాడారు. ఆర్టీసీ సిబ్బంది విధుల్లో ఎంతో నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, అసిసెంట్ ఇంజినీరింగ్ హనుమాన్ నాయక్, ఆర్టీసీ సిబ్బంది ముత్యాలు, ఎల్లయ్య, శ్రీనివాస్, బుడిగె అంజయ్య, జాకబ్, శంకర్, ప్రవీణ్, ప్రభాకర్, ప్రకాష్ రెడ్డి, జీఆర్.మోహన్, జీఎన్ రావు, వైవీరెడ్డి, సత్తయ్య, రంగ శ్రీనివాస్, నగేష్, వెంకటేష్, రమేష్, క్రాంతి, జగదీష్, వై.వి.రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో పిసిబి డిజైన్ అండ్ ఫ్యాబ్రికేశన్ పై వర్క్ షాప్



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో ఉన్న కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం బీటెక్ థర్డ్ ఇయర్ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మూడు రోజులపాటు, పిసిబి డిజైన్ అండ్ ఫ్యాబ్రికేషన్ అనే అంశంపై వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు రిసోర్స్ పర్సన్‌గా విశిష్ట ఇన్నావేటర్ కంపెనీ సీనియర్ ప్రాసెస్ ఇంజనీర్ మిస్టర్ సాదు సాయి సందీప్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం నిత్యం వాడే ఎలక్ట్రానిక్ పరికరాలలో పిసిబి ప్రింట్ సర్క్యూట్ బోర్డ్ వెన్నుముక లాంటిది అని విద్యార్థినిలకు వివరించారు. పారిశ్రామిక రంగాలలోని సంక్లిష్టమైన యంత్రాల వరకు పిసిబి ఎలక్ట్రానిక్ విడిభాగాలను అనుసంధానం చేయుటకు, పని చేయడానికి అవసరమైన ఫ్రేమ్ వర్క్ అందిస్తాయని అని అన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ప్రిన్సిపల్ డాక్టర్ గాంధీజ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, హెచ్‌ఓడి డాక్టర్ నరేష్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, రాము, లావణ్య, భవాని అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలన



కోదాడ, మేజర్‌న్యూస్ : రేపటి నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ ఉత్సవాల కోసం బస్టాండ్ ఎదురుగా ఉన్న బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వపరంగా జరగనున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవిలు సోమవారం పరిశీలించారు. ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యాదగిరి, వంటిపులి రమ శ్రీను మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సన్మాన సభ



కోదాడ, మేజర్‌న్యూస్ : కె.ఆర్. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఇరవై సంవత్సరాలుగా తెలుగు బోధిస్తున్న అధ్యాపకురాలు బంగారు శ్రీదేవి ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చందా అప్పారావు అధ్యక్షతన వీడ్కోలు సభ నిర్వహించారు. శ్రీదేవి 20 సంవత్సరాలుగా చెప్పిన భోధనా కృషిని అధ్యాపకులు గుర్తు చేసుకున్నారు. బోధనా రంగంలో ఎంతోమంది విద్యార్థులను వివిధ రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దిన శ్రీదేవి కృషి అధ్యాపక లోకానికి తలమానికం అన్నారు. తాను చదువుకున్న కళాశాలలోనె విద్యను బోధించడం ఒక అదృష్టమని శ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా దంపతులను కళాశాల తరఫున, అదేవిధంగా కుటుంబ సభ్యులు, బంధువులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



నాంపల్లి, మేజర్‌న్యూస్ : నాంపల్లి మండలంలోని పెద్దాపురం మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాయబోయే విద్యార్థులకు యూత్ ఫర్ సేవా సహకారంతో నవనిర్మాణ హెల్పింగ్ సొసైటీ వారు స్టడీ మెటీరియల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాల అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో గత సంవత్సరంలో సెలెక్ట్ అయిన విద్యార్థులకు స్వామి వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షులు కర్నాట శ్రీహరి బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి నరేష్ వాల్ ఇంటర్ జగన్ నాంపల్లి కేతన్ అశ్విజ్ లక్ష్మి నారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల దినోత్సవం

నాగారం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని డి.కొత్తపల్లి అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఘనంగా వయోవృద్ధుల దినోత్సవన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులను శాల్వులు పూలమాలతో సత్కరించారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ ప్రమీల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పట్ల గౌరవంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుమిత్ర హరిత సరస్వతి లక్ష్మీ మంజుల తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# హాలియా మున్సిపాలిటీలో వైద్య శిబిరం




హాలియా, మేజర్‌న్యూస్ : స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా హాలియా మున్సిపాలిటీ కార్యాలయ సమావేశ మందిరం నందు పారిశుద్ధ్య కార్మికులకు కార్యాలయ సిబ్బందికి వైద్య శిబిరంమున్సిపల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ సీజన్ వ్యాధులు వస్తున్న కారణంగా 52 మందికి చెక్ చేయడం జరిగినది. అందులో బిపి 5గురికి, షుగర్ 10 మందికి ఉన్నది. వారికి మందులు ఇవ్వడం జరిగినది. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వ్యాధుల్ని చెక్ చేయడం జరిగినది. ఎవరికి ఏ ఇబ్బంది లేకుండా అన్ని రకాల వ్యాధులను అరికట్టే విధంగా సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రామకృష్ణ, సిహెచ్ఓ తావునాయక్, వైస్ చైర్‌పర్సన్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు, కౌన్సిల్ సభ్యులు 1వ వార్డు కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, 8వ వార్డు కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ నాయక్, 9వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు తక్కలపల్లి సైదులు, మునిసిపల్ మేనేజర్ ఎం.ఎ.రషీద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, సూపర్‌వైజర్ తబిత, హెల్త్ అసిస్టెంట్ ఎం.సైదులు, ఎం.డి.జావిద్, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రజలను బిక్షగాలను చేస్తున్న పాలకులు

## సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు




తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఓట్ల కోసం సాధ్యం కానీ పథకాలను ప్రకటించి గెలిచిన తర్వాత ప్రజలని బిచ్చగాళ్ళ మాదిరిగా ఆ పథకాల కోసం ఎదురుచూసే విధంగా పాలకులు ప్రజల్ని మోసం చేస్తున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తుంగతుర్తి మండలంలోని వెలుగు పల్లి గ్రామ సిపిఎం పార్టీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రతి ఒక్కరికి 15 లక్షల రూపాయలు బ్యాంక్ అకౌంట్‌లో వేస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క వాగ్దానం అమలు చేయలేదని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం తూతూ మంత్రంగా కొన్ని వాగ్దానాలు అసంపూర్తిగా ఇచ్చి ప్రజలను పిచ్చివాళ్లను చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గడ్డం ఎల్లయ్య, గుడిపాటి వెంకయ్య, మల్లెపాక రామచంద్రం, మల్లయ్య, సత్తయ్య, నాగరాజు, పిచ్చమ్మ, బురకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాల విద్యార్థుల పట్ల కరిగి కదులుతున్న దాతల హృదయాలు

నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రకృతి సృష్టించిన బీభత్సంతో వచ్చిన అకాల వర్షాలకు పుస్తకాలు తడిసి పూర్తిగా పాడవడంతో ఇబ్బందులు పడుతున్న మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన విద్యార్థుల సమస్యలపై స్పందించిన గ్రామానికి చెందిన కాస శ్రీనివాస్ వారి స్నేహితుడు మెంచు సోమనరసయ్య జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్సిళ్లు,పెన్నులు, మరోదాత దారం



శ్రీనివాస్ నోట్ పుస్తకాలు విద్యార్థులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.శివయ్య, ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి, వాంకుడోత్ వెంకన్న నాయక్‌లు మాట్లాడుతూ గ్రామంలోని ఆపదలో ఉన్న పాఠశాల విద్యార్థుల గురించి ఆలోచన చేసి విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేసి విద్యాప్రగతిని కాంక్షించడం చెప్పుకోదగిన విషయనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సిద్ధిక్ పాష, అజయ్ కుమార్, చిలకమ్మ, మంగు, డోర్నెస్, నుశ్రతున్నిసా బేగం, అరుణ, సీత, రవి తదితరులు పాల్గొన్నారు.

# మౌన యుద్ధం మనిషి మిన్న

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : మనిషికన్నా మనిషి మాటకున్న విలువ మిన్న మనుషుల మధ్య మాటలకున్న విలువ మరీ మిన్న మనుషుల మధ్య మాట కరువైనపుడు శ్మశాన నిశ్శబ్దం రాజ్యమేలుతుందిప్రభుత్వానికీ ప్రజలకూ మధ్య మాట కరువైనవుడు రాజ్యమే ఒక శ్మశానాన్ని తలపిస్తుంది- అవును! ఇప్పుడు కాశ్మీర్‌లో అదే జరుగుతోంది. ఉగ్రవాదానికి-కేంద్రానికి మధ్య అంటూ మొదలైన యుద్ధం ఇప్పుడు కేంద్ర పాలక పార్టీకి - కాశ్మీర్‌లోని ప్రజాస్వామ్య పార్టీలకూ మధ్య కేంద్రీకృతమైంది. ఫలితంగా కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ చెరసాలలో మగ్గుతున్నారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగుని విపరీతమిది. తలచుకుంటేనే వొళ్లంతా జలదరించే అనూహ్యమైన అప్రజాస్వామిక పరిణామమిది. మరీ ముఖ్యంగా భారతదేశ జాతీయజెండా కాశ్మీర్‌లో సగర్వంగా ఎగిరేందుకు జీవితాంతం చావుకు ఎదురీది శ్రమించిన 81ఏండ్ల కురువృద్ధుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లాను అరెస్టు చేయడం. ఫరూఖ్ అబ్దుల్లా విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పరమ దుర్మార్గమైనది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఆగస్టు 5 నుంచే ఫరూఖ్‌ను గృహనిర్బంధంలో ఉంచారు. ఆగస్టు 6న కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రసంగిస్తూ ఫరూఖ్‌ను అరెస్టు చేయడం కానీ, నిర్బంధంలోకి తీసుకోవడం కానీ జరగలేదని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధమాడారు. దీంతో తమిళనాడుకు చెందిన ఎండీఎంకే నేత వైగో ఫరూఖ్ ఎక్కడున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్ దాఖలు చేయడంతో ఆయనను అరెస్టు చేసినట్టు ప్రకటించారు.

సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే తరిగామితో సహా కాంగ్రెస్, నేషనల్ కాంగ్రెస్, పీపుల్స్‌డెమోక్రటిక్ ఫ్రంట్.. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములైన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలంతా ఇప్పుడు నిర్బంధంలో మగ్గుతున్నారు. ఇన్నాళ్ళూ కాశ్మీర్ ప్రజల గొంతుకగా ఉన్నవారు, వేర్పాటువాదుల నుంచి పొంచి ఉన్న ముప్పుకు బెదరకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్ళంతా జైళ్ళల్లో మగ్గుతున్నప్పుడు ఇక అక్కడ రాజకీయ ప్రక్రియకు తావెక్కడిది? దశాబ్దాలుగా రగులుతూ ఉన్న కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు వీలెక్కడిది? అంటే, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించేందుకు సిద్ధంగా లేదని మనకు అర్థమవుతున్న అంశం. మరి, రాజకీయ ప్రక్రియకు పూర్తిగా తలుపులు మూసేసిన కేంద్రం ఇప్పుడు అక్కడ ఏమి చేయబోతోంది? మాటలకు (చర్చలకు) మార్గం మూసేసిన తరువాత ఏమి జరుగుతుంది? మరింతగా నిర్బంధం పెరుగుతుంది. మరిన్ని వేలమందిని జైళ్ళల్లో కుక్కేస్తారు. కాశ్మీర్‌లో జైళ్ళు చాలకపోతే దేశంలోని జైళ్ళన్నిటికీ కాశ్మీరీయులను తరలిస్తారు. నిజానికి ఇప్పటికే ఆ తరలింపు మొదలయ్యింది. ఇంటికొక్కరు, ఆ ఇంటిని పోషించాల్సిన అవసరం, శక్తి ఉన్నవాళ్ళు ఇంటికి దూరమైన తరువాత ఆ కుటుంబం, కుటుంబానికి దూరమై జైలులో ఉన్న వ్యక్తి డీలా పడిపోతాడనీ, తీవ్ర నిరాశలో, నైరాశ్యంలో కూరుకు పోతారనీ, ఎంత ప్రతిఘటించినా వ్యర్థం, అత్యంత బలమైన రాజ్యంతో ఢకోని తాము అనుకున్నది సాధించడం అసాధ్యమన్న నిర్ణయానికి వచ్చి సర్కారుతో రాజీ పడతారనీ, ఉన్న దాంతో సర్దుకుపోవడం అలవర్చుకుని అణగిమణగి పడిఉంటారనీ.. కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే కేంద్రంలోని బీజేపీ సర్కార్ కాశ్మీర్ ప్రజలపై మానసిక యుద్ధం చేస్తున్నదిప్పుడు. చుట్టూ నిశ్శబ్దాన్ని నింపి, నిశ్శబ్దంలో జనాన్ని నింపి, ఆ మాటలు లేని మౌన జీవితంతో జనం విసిగివేసారిపోయేలా చేసి లొంగదీసుకోవాలని చూస్తోంది.

కాశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పూర్తిగా సమర్థనీయమని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రకటించిన తరువాత ఇక ప్రజలకు ప్రత్యామ్నాయం ఎక్కడిది? తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై జరుగుతున్న దౌర్జన్యాన్ని జనం ఎక్కడికెళ్లి విన్నవించుకోవాలి? తమకు న్యాయం జరిగేలా చూడాలని ఎవరిని వేడుకోవాలి? అలా విన్నవించుకునే, వేడుకునే అవకాశం లేకుండా చేయడమే నరేంద్ర మోడీ సర్కారు ఎత్తుగడ. ప్రత్యామ్నాయం కోల్పోయిన జనం అనివార్యంగా తాము చెప్పినట్టు వింటారని, తమ కాళ్ల చెంత పడి ఉంటారనీ కమలనాథుల నమ్మకం.

నిజమే! లోపల రగులుతున్న అగ్నిపర్వతం కూడా బద్ధలయ్యే వరకూ పైకి ప్రశాంతంగానే కనిపిస్తుంది. అంతమాత్రాన అది బద్దలయ్యేవరకు తనలోపల ఉన్న గుణాన్ని కోల్పోయినట్టు కాదు. ప్రజలూ అంతే. జీవితం తమలో రగిలించిన తిరుగుబాటు తత్వాన్ని ఆశయం సిద్ధించేంత వరకూ అస్సలు కోల్పోరు. ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో లోలోన అణచుకుంటారు. అదనుచూసి అగ్నిపర్వతమై బద్ధలవుతారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి.

కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి. భూమి లోపల ఉన్న ఈ అణుధార్మిక పదార్థం ఓసారి బయటకొస్తే సంభవించే ముప్పును ఎవ్వరూ ఆపలేరు. యురేనియం అనుభవాలను ప్రత్యక్షంగా చవిచూసిన ధనిక దేశాలు వాటి తవ్వకాల నుంచి క్రమంగా తప్పుకుంటున్నాయి. అగ్రరాజ్యం అమెరికా కూడా 1982 తర్వాత ఈ తవ్వకాలను దాదాపు నిలిపేసింది. తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో పెద్దఎత్తున ఉద్యమాలూ సాగాయి. ఈ నేపథ్యంలో ధనిక దేశాలు యురేనియంతో నడుస్తున్న అణువిద్యుత్ కేంద్రాలను మూసేశాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో దాని వినియోగం పెంచడం ద్వారా తమ అవసరాలు తీర్చుకోవాలని భావిస్తున్నారు. బహుళజాతి సంస్థలు, బడాకార్పొరేట్ల సేవలో తరిస్తున్న మన పాలకులు అందుకు జీ హుజూర్ అంటున్నారు. మన ప్రజలను బలిపశువులను చేసి మరీ దేశ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు. ఇందులో మోడీ ముందున్నారు. ఆ విధానాల దుష్ఫలితాలు మనం అనుభవిస్తూనే ఉన్నాం. కేంద్రం నియంత పాలనకు బోలెడు సాక్ష్యాలు మన కండ్లముందే ఉన్నాయి. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేసిన తీరు దేశ ప్రజలకు తెలుసు. ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతూనే వేలాదిమంది సాయుధులతో ప్రజా తిరుగుబాట్లను అణిచింది. ప్రజాస్వామ్య దేశంలో సైనికపాలన సాగిస్తున్నది. ఈ ఉదంతాలు దేన్ని తెలియజేస్తున్నాయి?

రేపు నల్లమల కేంద్రంగా సాగుతున్న యురేనియం తవ్వకాల కోసమూ ఈ చర్యలకు పోదని అనుకోలేం. కాబట్టి ప్రజలూ ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇన్నాళ్లూ బీజేపీతో ఏ బంధం కొనసాగినా ఈ విపత్కర స్థితిలో మాత్రం తమను గెలిపించిన ప్రజలు, రాష్ట్ర ప్రయోజనాలే ప్రాధాన్యం కావాలి. కేవలం ప్రకటనలతో కేంద్రం లొంగదు. ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని అనుమతులూ రద్దు చేయాలి. వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. సమస్య కేవలం చెంచులదో, నల్లమలవాసులదో మాత్రమే కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 9కోట్ల మంది ప్రజల జీవన్మరణ సమస్య. రాష్ట్రం కేంద్ర సర్కారును ప్రత్యక్షంగా ఢకోనాలి. సుప్రీంకోర్టు తీర్పుతో 2013లో ఒడిస్సాలో 'వేదాంత' చేపట్టిన బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమానికి అక్కడి సర్కారు దిగొచ్చింది. స్వయంగా ప్రజాభిప్రాయసేకరణ జరిపింది. ఇందుకు కేసీఆర్ ప్రభుత్వమూ స్వయంగా పూనుకోవాలి. తన మాటకు కట్టుబడాలి. ఏ అనుమానాలకూ తావీయకుండా నిజాయితీ చాటుకోవాలి. అంతిమంగా ప్రజా ఉద్యమాలే పరిష్కారం. అగ్రరాజ్యం అమెరికా కూడా 1982 తర్వాత ఈ తవ్వకాలను దాదాపు నిలిపేసింది. తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో పెద్దఎత్తున ఉద్యమాలూ సాగాయి. ఈ నేపథ్యంలో ధనిక దేశాలు యురేనియంతో నడుస్తున్న అణువిద్యుత్ కేంద్రాలను మూసేశాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో దాని వినియోగం పెంచడం ద్వారా తమ అవసరాలు తీర్చుకోవాలని భావిస్తున్నారు. బహుళజాతి సంస్థలు, బడాకార్పొరేట్ల సేవలో తరిస్తున్న మన పాలకులు అందుకు జీ హుజూర్ అంటున్నారు. మన ప్రజలను బలిపశువులను చేసి మరీ దేశ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు.

### దివిస్ సంస్థ ఆధ్వర్యంలో
## వాటర్ ప్లాంట్ ప్రారంభం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని జాలు కాలువ గ్రామంలో దివిస్ లేబోరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో 5,36,000 రూపాయల నిధులతో గ్రామంలో ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను సోమవారం పంచాయతీ కార్యదర్శి అపర్ణ చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి అపర్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దివిస్ యజమాన్యం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ నుంచి స్వచ్ఛమైన త్రాగునీరును వినియోగించుకోవాలని కోరారు. అంతేకాకుండా గ్రామ అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహకారం అందించిన దివిస్ యజమాన్యానికి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దెల సందీప్ చంద్రారెడ్డి మహమ్మద్ హుస్సేన్ దివిస్ అధికారులు యస్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉద్యోగులను ప్రక్షాళన చేయాలి

**- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్**







వలిగొండ, మేజర్‌న్యూస్ : మండలంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24 గంటల అత్యవసర వైద్య సదుపాయాలు, కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి శాసనసభ్యులకు వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ గత పది సంవత్సర కాలం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గత పాలకుల అండతో వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తిష్ట వేసి ప్రజలకు సరైన వైద్యము అందించడం లేదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లలో సరైన మందులు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు అలాగే సరైన ఆధునాతనమైన యంత్రాలు అందించి ల్యాబ్ టెక్నీషియన్ సెంటర్‌లను కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. వెంటనే మండలంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బందిని ప్రక్షాళన చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఉన్నారు.

## ఉద్యమకారుల ఫోరం నాయకులకు ఘన సన్మానం

వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు, నాయకురాళ్లకు సోమవారం మండల కేంద్రంలోని టీయూఎఫ్ కార్యాలయంలో తాజా మాజీ రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి, ఉమ్మడి జిల్లా తాజా మాజీ అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాజా మాజీ రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి ఉద్యమకారులు ఎవరు అధైర్య పడవద్దని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి వలిగొండ మండల ఉద్యమకారుల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించగా ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జోగు అంజయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, గంధమల్ల బాలయ్య, మల్లం వెంకటేశం, చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ రామన్నపేట టీయూఎఫ్ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, ఎండి ఖలీల్, చీమకండ్ల శ్రీనివాస్, ఇమామ్, బాబు,ఎక్కల దేవి శ్రీనివాస్, పబ్బు లక్ష్మయ్య, గంగాదారి సత్తయ్య, గంధమల్ల గోపాలు, ఏ.స్వామి, మంటి లింగయ్య, ఐటిపాముల పుష్ప, కదిరేని స్వామి, కీర్తి కలమ్మ, నాగెల్లి రాములు, ఎదురుగట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం చంద్రమౌళి మృతి బాధాకరం

**మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణానికి చెందిన మహేశ్వరం చంద్రమౌళి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలో చంద్రమౌళి మృతి దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రమౌళి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ ఉన్నారు.

## గిట్టుబాటు ధర కోసం గిడ్డంగులలో నిల్వ చేసుకోవాలి




వెూత్కూర్, మేజర్‌న్యూస్ : వ్యవసాయ ఉత్పత్తులకు సరియైన గిట్టుబాటు ధర లేనప్పుడు రైతులు తమ ఉత్పత్తులను గిడ్డంగులలో నిల్వ చేసుకోవచ్చని జాతీయ మొక్కల ఆరోగ్య యాజమాన్య సంస్థ వ్యవసాయ సహాయ సంచాలకులు డా.బి. జ్యోతి అన్నారు. సోమవారం మండలంలోని పాటిమట్ల గ్రామంలోని రైతువేదికలో ఏరువాక కేంద్రం, జిల్లా, మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు గిడ్డం గులలో నిల్వ చేసుకున్న పంట ఉత్పత్తుల నుండి రైతులు రుణాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. యాదాద్రి భువనగిరి ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.బి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం పత్తిపంటలలో జాజురోగం విపరీ తంగా వస్తుందని దీనికి గాను రైతులు 13.0.45 గాని, 19.19.19, ఆగ్రోమిన్ మాక్స్‌ను పిచికారీ చేయవలసిందిగా కోరారు. రైతులు తమ సందేహాలు మరిన్ని వివరాలకు సంబంధిత అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ సహాయ సంచాలకులు డి.పద్మావతి, మండల వ్యవసాయ అధికారిణి వి.కీర్తి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.అశోక్ కుమార్, టి.గోపినాథ్, ఏ.వేణు, రైతులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : చేనేత సహకార సంఘాలకు 12 సంవత్సరాల నుండి ఎన్నికలు నిర్వహించలేదని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య అన్నారు. సోమవారం స్థానిక చేనేత పారిశ్రామిక సహకార సంఘం 79వ సాధారణ మహాసభను సంఘ అధ్యక్షుడు జల్ది రాములు అధ్యక్షతన సంఘం భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జియోటాగ్ ఉన్న చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకం పునరుద్ధరించాలని, చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ మాఫీ చేయాలని, కార్మికుల వ్యక్తిగత రుణాలు కూడా మాఫీ చేయాలని, చేనేత మిత్ర పథకం కింద చేనేత కార్మికులకు అనుబంధ కార్మికులను కలిపి ఐదు వేల రూపాయలు వారి అకౌంట్లో జమ చేయాలని అన్నారు. చేనేత కార్మికులకు చేనేత బీమా పథకం కింద 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో గుండాల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు దుదుక ఉప్పలయ్య, రహీం ఖాన్ పేట సంఘం అధ్యక్షుడు కొక్కుల సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు గంగుల రాములు, ఉపాధ్యక్షులు చుంచు లక్ష్మయ్య, కార్యదర్శి గంగుల నర్సయ్య, కార్యవర్గ సభ్యులు కూరపాటి రాములు, మహేశ్వరం మురళి, పోచం సాయమ్మ, వంగరి ధనమ్మ, సహకార సంఘం మేనేజర్ వేముల నర్సయ్య, దోర్న గోపయ్య, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌నగర్‌లో పోషణ మాసం



దామచర్ల, మేజర్‌న్యూస్ : పౌష్టికాహారం ఆరోగ్యం పరిశుభ్రత గురించి వివరణ మిర్యాలగూడ ప్రాజెక్ట్ పరిధిలో సీడీపీఓ మమత ఆదేశానుసారం, పోషణ మాసంలో భాగంగా షెడ్యూల్ ప్రకారం చిల్లాపురం సెక్టార్ పరిధిలోని శ్రీనివాసనగర్ అంగన్వాడి కేంద్రం నందు, హెల్త్ సూపర్వైజర్లతో జాయింట్ సెక్టార్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఆశ, సూపర్వైజర్, ఆరోగ్య పర్యవేక్షకుడు పోషాన్ మాసం అనుభవాన్ని సంయుక్తంగా చర్చించడం జరిగింది ఉత్తమ అభ్యాసాలను డాక్యుమెంట్ చేయడానికి, రాబోయే షెడ్యూల్‌ను చర్చించి పోషణ మాసంలో సాధించిన కార్యక్రమాలను సమీక్షించడం, జరిగిందిపొసనామాస విజయాలను జరుపుకోవడం జరిగింది. పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. అదేవిదంగా వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు మరియు అంగన్వాడీ కేంద్రాలలో లభించే పౌష్టికాహార పదార్థాలను గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో వాణి, సెక్టార్ లెవెల్‌లో అందరూ అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పటిక లింగానికి హారతిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతో పాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# హిందీ పక్షోత్సవాలో గెలుపొందిన వారికి బహుమతులు

## డివిజనల్ మేనేజర్ హిరాసింగ్

*నల్గొండ జిల్లా బ్యూరో*



భారత ఆహార సంస్థ ప్రధాన కార్యాలయం, న్యూఢిల్లీ వారి సూచనల మేరకు సంస్థ నల్గొండ డివిజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుంచి 30 వరకు హిందీ పక్షోత్సవాలు నిర్వహించబడ్డాయి. ఈ పక్షోత్సవాల్లో భాగంగా ఉద్యోగులకు వ్యాసరచన, అనువాదం, డిక్టేషన్, క్విజ్, హిందీ టైపింగ్, అంత్యాక్షరి పోటీలు నిర్వహించబడ్డాయి. సోమవారం విజేతలకు బహుమతుల ప్రదానం, ముగింపు కార్యక్రమం సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ శ్రీ హీరా సింగ్ రావత్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో సీనియర్ అధికారులు కెఎన్‌కె ప్రసాద్, రఘుపతి, బిల్లా శ్రీనివాస్‌రావు, రాజభాష మేనేజర్ కాసిరెడ్డి, హిందీ విభాగం సహాయకులు మమతా షా తదితరులు పాల్గొన్నారు.

# రజక మటన్ షాపుల నూతన కమిటీ ఎన్నిక

## నలపరాజు సైదులు

నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : ఐలమ్మ రజక మటన్ షాపుల అసోసియేషన్ నూతన కమిటీ నల్లగొండ పట్టణం స్థానిక ఐలమ్మ భవన్‌లో ఏర్పాటు కావడం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నలపరాజు సైదులు ముఖ్యఅతిథిగా హాజరై మటన్ షాపుల సమస్యలపై, మున్సిపాలిటీ అవలంబిస్తున్నటువంటి విధానాలపై మటన్ షాపుల వారికి నల్లగొండ మున్సిపాలిటీలో స్థలాలు ఏర్పాటు చేయాలని వారికి ఉన్నటువంటి వివిధ సమస్యలపై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కట్లకుంట్ల శంకర్, ప్రధాన కార్యదర్శిగా వట్టికోటి శంకర్, కోశాధికారిగా కునుకుంట్ల వెంకన్న, ఉపాధ్యక్షులుగా కట్టకుంట్ల పరమేష్, సహాయ కార్యదర్శిగా వట్టికోటి నరసింహ, సభ్యులుగా గడ్డం నరసింహ, కస్పరాజు వెంకన్న, పగిళ్ల నరేష్, చిక్కుల వెంకన్న, నాంపల్లి సైదులు, అనుముల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కొండపోచమ్మ, మల్లన్న సాగర్, నుండి విడుదలైన నీరు ఆలేరు పట్టణంలోని పెద్దవాడు దుర్గమ్మ పాదాల చెంతవరకు రావడంతో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పెద్దవాగులో గోధారమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి, నూతన చీరను సమర్పించి, హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలానికి కృషి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రతిపక్షాలకు మంచి పని చేస్తున్న ఆరోపణలను చేయడంతో చురకలంటించారు. గత మీ ప్రభుత్వంలో గోదావరి నీళ్లను ఆలేరు నియోజకవర్గనికి తీసుకొని వచ్చారా అని ప్రశ్నించారు. తపాస్ పల్లి నుండి కొన్నే, బొందుగుల, ఇంకా పలు గ్రామాల చెరువులను మీరు ఎప్పుడైనా నింపారా అని ప్రశ్నించారు.పది రోజులపాటు ముఖ్యమంత్రి, మంత్రులు అధికారులను బ్రతిమిలాడుతూ గోదావరి నీళ్లను తీసుకుని వచ్చి ఆలేరు నియోజకవర్గ రైతుల కాళ్లు కడుగుతున్నామన్నారు. దీని మీద కూడా మీరు దుర్మార్గమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గతంలో వర్షాలతో పెద్దవాగు ప్రవహించేదని అన్నారు. ఇప్పుడు ఇంత కరువు కాలంలో కుంద చెరువులు కుంటలు నింపడం కాంగ్రెస్ సాధ్యమైంది అన్నారు. గత ప్రభుత్వంలో కనీసం మల్లన్న సాగర్‌తో చెరువులను నింపారా అని అడిగారు. మీ ప్రభుత్వంలో ప్రాజెక్టులతో గంధమల్లను



నీటితో ఎందుకు నింపలేదని అడిగారు. కొందరు ఇప్పుడు వచ్చేవి కాళేశ్వరం నీళ్ళని అంటున్నారు. కానీ కాళేశ్వరం మేడిగడ్డ, ఈ రెండు గంగలో కలిసిపోయాయన్నారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన ఎస్సార్ ఎస్పీ నుండి కొండపోచమ్మ, తపాస్‌పల్లి, రిజర్వాయర్లలో నింపి ఆలేరు నియోజకవర్గాన్ని నీళ్లతో సస్యశ్యామలం చేస్తున్నామని అన్నారు. మీ ప్రభుత్వంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేశారన్నారు. గంధమల్లను 1.4టిఎంసితో ఏ ఒక్కరికి నష్టం కాకుండా ప్రాజెక్టు నిర్మాణం చేస్తామన్నారు. ఇలాంటి ఆరోపణలు చేస్తే మీకు స్థానిక సంస్థ ఎలక్షన్స్‌లలో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### యాదాద్రి భువనగిరి జిల్లాలో

# విద్యావ్యవస్థ పూర్తిగా నీరుగారిపోతుంది



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ పలు అంశాల పైన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. జిల్లాలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోతుంది కొంతమంది ఉపాధ్యాయుల వల్ల అమాయక తండాల్లో గ్రామాల్లో ఉండే పేదింటి పిల్లలకు ప్రభుత్వ నుండి అందాల్సిన ఉచిత విద్య సరిగా అందడం లేదు, పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అలాగే సంక్షేమ హాస్టల్లో పూర్తిస్థాయిలో తనిఖీ చేసి పిల్లలకు సంపూర్ణమైన వస్తువులు కల్పించాలని డిమాండ్ చేశారు, అలాగే యాదాద్రి భువనగిరి జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి లేకపోవడం బాధాకరం వెంటనే అధికారి నియమించాలి. అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో వార్డెన్ల కోరుతూ చాలా ఉంది ఒక్క వార్డెన్ మూడు హాస్టలను మైంటైన్ చేస్తున్నారు. కావున తలలోనే వార్డెన్లను నియమించి పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, రాచకొండ గ్రామాల్లో ఉండే పాఠశాలను విసిట్ చెయ్యాలి, దానితోపాటు జిల్లాలో ఉన్న మోడల్ స్కూల్లో కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించాలి కలెక్టర్‌కి విన్నపించడం జరిగింది. ఇంకా జిల్లాలో మరిన్ని అంశాల పైన సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, రవి నాయక్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన రేగు సిద్ధులు

రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజాపేట మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి వెంకటేష్ ఇటీవల మరణించగా సోమవారం వారి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుడు రేగు సిద్ధులు పరామర్శించి. 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మధు, గోల్కొండ బిక్షపతి, తాళ్లపల్లి ప్రవీణ్, మహేష్, మహేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలి

## - ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విద్య వ్యవస్థ బాగుపడాలని అప్పుడే విద్యా వ్యవస్థలో ఉన్న అంతరాలు తొలగిపోతాయని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని శివన్నగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు కొండ్రపల్లి జనా ర్ధన్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజర య్యారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు జనార్ధన్‌ను పూలమాలలు శాలువా మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్మాన గ్రహీత జనార్ధన్ తన ఉపాధ్యాయ వృత్తిలో వివిధ పాఠశాలలో విద్యాబో ధనలు చేస్తూ విద్యార్థులను ఆయా రంగాల్లో అభివృద్ధి అయ్యేలా ప్రోత్సహించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివే విధంగా వారికి సృజనా త్మకతతో కూడిన విద్యాబోధన చేశారని కొనియాడారు. ఎంతో దూర దృష్టితో విద్యార్థుల భవిష్యత్తును ఊహించి పాఠశాల అభివృద్ధి కోసం తపించే వ్యక్తి కాబట్టే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఆయనను వరించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కంటే దీటుగా తయారుచేయాలని ఎప్పుడూ పరితపించే వారన్నారు. ప్రభుత్వ విద్యా రంగం బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభు త్వ బడులలో చదివే విధంగా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని అన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని అన్నారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసి గత కౌన్సిలింగ్‌లో బదిలీ అయి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్లసైదులు, రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి నల్ల నరసింహ, రాఫెల్, శ్యాంసుం దర్, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, కాశిరెడ్డి కృష్ణారెడ్డి, మర్రిగూడ మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, గిరి యాదయ్య, శ్రీనివాసరావు, మాలతి, అమృతదేవి, శారద, జయప్రద, కళా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సబితా యాదగిరి రెడ్డి, పాఠశాల దాత శ్రీనివాస్ రెడ్డి, శివన్నగూడ పాఠశాల సహ ఉపాధ్యాయులు బిక్షమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

